# ఇండియన్ ఎకానమీ

## లింగ అసమానతలు (Gender Inequalities)

★ 'Sex' అనేది జైవిక లేదా జీవ సంబంధ, శరీర ధర్మపరమైన గుర్తింపు.

★ Gender అనేది సామాజిక గుర్తింపు.

★ జెండర్ అనేది ఒక చలనశీలతతో కూడుకున్న ఆస్తిపరమైన భావన. ప్రతి వ్యక్తి జెండర్ కింద పేర్కొన్న నాలుగు అంశాలతో ముడిపడి ఉంటుంది.

1. మానవ జీవశాస్త్రం (బయాలజీ).
2. స్త్రీనా, పురుషుడా, ఇద్దరూ కాని వ్యక్తా అని ప్రతి ఒక్కరికీ అంతర్గతంగా ఉండే సొంత గుర్తింపు (జెండర్ ఐడెంటిటీ).
3. రెండో అంశానికి అనుగుణంగా ఏర్పడే బాహ్య ప్రవృత్తి, నడవడిక (జెండర్ ఎక్స్‌ప్రెషన్).
4. ఒక సమాజం, ఆ సమాజానికి చెందిన ఆడవాళ్లు, మగవాళ్లకు ఆపాదించే పాత్రలు, విధులు (జెండర్ రోల్స్).

★ లింగ అసమానత అంటే 'ఆరోగ్యం, విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాల్లో స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు ఉండటం'.

**ముఖ్యమైన భావనలు (Gender Stereotype):**

★ ఒక సమూహానికి చెందిన ప్రజల్లో నాటుకుపోయిన ఆలోచనలు, అంచనాల సమూహమే 'Gender stereotype'

**ఉదా:** Women are dependent, Men are powerful.

**లింగ సామాజీకరణం (Gender Socialisation):**

★ 'ఒక వ్యక్తి లేదా సమూహపు ప్రజలు వారి లింగానికి సంబంధించిన నియమాలను, నమ్మకాలను, వైఖరులను పొందడమే లింగ సామాజీకరణం'.

**లింగ సంవేదీకరణం (Gender Sensitisation):**

★ లింగ సమానత్వ అంశాలపై వ్యక్తుల్లో అవగాహనను పెంపొందించి, నడవడికను మార్పు చెందించడమే లింగ సంవేదీకరణం.

★ దీన్ని వివిధ రకాల అవగాహన సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించడం వల్ల కలిగించవచ్చు

**Sex:**

★ స్త్రీ, పురుషుల మధ్య ఉండే జీవ సంబంధ తేడాలను 'Sex' అంటారు. ఇవి విశ్వవ్యాపితం, శాశ్వతం.

**ఉదా:** స్త్రీ, పురుషుడు (Female and Male)

**Gender:**

★ ఒక ప్రాంతం లేదా సంస్కృతిలో నిర్మితమైన స్త్రీ, పురుషుల పాత్రలు జెండర్.

**ఉదా:** Masculine, Faminine

### మహిళలకు సంబంధించిన నివేదికలు

**The Global Gender Gap Report – 2015**

దీన్ని ప్రతి సంవత్సరం రూపొందిస్తున్న సంస్థ – ప్రపంచ ఆర్థిక వేదిక (WEF).

★ ఇందులో స్త్రీల ఆర్థిక, విద్యాపర, ఆరోగ్య, రాజకీయ, స్థితిగతులను ప్రాతిపదికగా తీసుకుంటారు.

★ 2015లో 145 దేశాల్లో చేసిన సర్వేలో భారత్ పొందిన స్థానం – 108 (2014లో ఇది 114).

★ భారత్ పొందిన గ్రేడింగ్: 0.664

★ ఈ నివేదికలో మొదటి స్థానం ఐస్‌లాండ్ పొందగా, రెండో స్థానంలో నార్వే నిలిచింది.

★ దీనిలో లింగపరమైన అంశాల రీత్యా భారత ఉపఖండ దేశాల స్థానాలు: బంగ్లాదేశ్ – 64, శ్రీలంక – 84, నేపాల్ – 110. అంటే భారత్ కంటే ఈ దేశాలు మెరుగైన స్థితిలో ఉన్నాయి.

★ బ్రిక్స్ (BRICS) దేశాల పరిస్థితి: రష్యా – 75, బ్రెజిల్ – 85, చైనా – 91

★ బ్రిక్స్ దేశాలు కూడా మెరుగైన స్థితిలో ఉన్నాయి.

**లింగ అసమానతల సూచీ (Gender Inequality Index – GII) – 2014**

★ ఇది UNDP రూపొందించే నివేదిక

★ ఇందులో భారత్ పొందిన స్థానం: 130

★ ఈ నివేదికలో భారత్ గ్రేడింగ్: 0.563

★ ఇతర బ్రిక్స్ దేశాల స్థానం: చైనా – 40, బ్రెజిల్ – 97

***వివిధ అంశాల్లో భారతదేశ స్థానం***

★ మాతా మరణాల రేటు (MMR): 190

★ పార్లమెంట్‌లో మహిళల వాటా: 12.4%

★ మాధ్యమిక విద్యను పొందిన శాతం: 27% (పురుషులు: 56.6%)

★ శ్రామికుల్లో మహిళా వాటా: 27% (పురుషులు: 79.9%)

## లింగ అభివృద్ధి సూచీ

**(Gender Development Index – GDI) – 2014:**

★ దీన్ని రూపొందించేది – UNDP (1995 నుంచి)

★ ఇది లింగపరమైన అభివృద్ధిని సూచిస్తుంది.

★ దీనిలో భారత్ 5వ సమూహంలో నిలిచింది (విలువ: 0.795)

★ మానవాభివృద్ధి సూచీలో భారత్ విలువ: 0.525

**జీవితకాలం:** స్త్రీలు: 69 సంవత్సరాలు

పురుషులు: 66.6 సంవత్సరాలు

★ Expected years of Schooling:

స్త్రీలు: 11.3%

పురుషులు: 11.8%

★ 2011 కొనుగోలు సారూప్యత (PPP) ప్రకారం తలసరి స్థూల జాతీయాదాయం:

స్త్రీలు: 2116 డాలర్లు

పురుషులు: 8656 డాలర్లు

## లింగ సాధికారత కొలమాని

**(Gender Empowerment Measure)**

★ ఇది పరిపాలన, రాజకీయ రంగాల్లో మహిళలు ఏ విధంగా పాలుపంచుకుంటున్నారో తెలుపుతుంది.



www.eenadupratibha.net
www.eenadupratibha.net

**మదర్ ఇండెక్స్ – 2015:**

★ ప్రపంచంలోని మహిళల స్థితిగతులను అంచనా వేస్తూ అమెరికాలోని 'సేవ్ ది చిల్డ్రన్' అనే స్వచ్ఛంద సంస్థ (అర్బన్ డిస్అడ్వాంటేజ్' పేరిట రూపొందించిన 'మదర్ ఇండెక్స్ – 2015' వార్షిక నివేదికను 2015, మే 6న అప్పటి కేంద్ర అల్ప సంఖ్యాక వర్గాల వ్యవహారాల మంత్రి నజ్మా హెప్తుల్లా విడుదల చేశారు.

★ ఈ జాబితాలో భారత్ 140వ స్థానంలో నిలిచింది. తల్లి ఆరోగ్యం, పిల్లల శ్రేయస్సు, విద్య, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

★ *'Gender' అనే పదం లాటిన్, ఫ్రెంచ్ పదాల నుంచి వచ్చింది. ఈ భాషలో Gender అంటే Kind.*

★ *సైమన్ డి. బొవెరి తన గ్రంథమైన సెకండ్ సెక్స్ (Second sex) లో Sex, Gender కు ఉన్న వ్యత్యాసాలను వివరించాడు.*

★ *Sex స్థానంలో Gender అనే పదాన్ని ఉపయోగించడం ప్రారంభించింది – అమెరికాకు చెందిన Food and Drugs Administration.*

**ప్రపంచ దేశాల్లోని జనాభాలో స్త్రీ, పురుష నిష్పత్తి**

| దేశం | 2001 | 2011 |
|---|---|---|
| ప్రపంచం | 986 | 984 |
| చైనా | 944 | 926 |
| భారత్ | 933 | 943 |
| అమెరికా | 1,029 | 1,025 |
| ఇండోనేషియా | 1,004 | 988 |
| బ్రెజిల్ | 1,025 | 1,042 |
| పాకిస్థాన్ | 938 | 943 |
| రష్యన్ ఫెడరేషన్ | 1,140 | 1,167 |
| బంగ్లాదేశ్ | 958 | 978 |
| జపాన్ | 1,041 | 1,055 |
| నైజీరియా | 1,046 | 987 |

**భారతదేశ జనాభాలో స్త్రీ, పురుష నిష్పత్తి**

| సంవత్సరం | ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్య |
|---|---|
| 1901 | 972 |
| 1911 | 964 |
| 1921 | 955 |
| 1931 | 950 |
| 1941 | 945 |
| 1951 | 946 |
| 1961 | 941 |
| 1971 | 930 |
| 1981 | 934 |
| 1991 | 929 |
| 2001 | 933 |
| 2011 | 943 |

**మొత్తం జనాభా లింగ నిష్పత్తి (ఒ.ఎస్.ఆర్), పిల్లల లింగ నిష్పత్తి (సి.ఎస్.ఆర్)**

| | 1951 | 1961 | 1971 | 1981 | 1991 | 2001 | 2011 |
|---|---|---|---|---|---|---|---|
| మొత్తం జనాభా లింగ నిష్పత్తి | 946 | 941 | 930 | 934 | 927 | 933 | 943 |
| పిల్లల లింగ నిష్పత్తి | 983 | 976 | 964 | 962 | 945 | 927 | 918 |

**మొత్తం జనాభా లింగ నిష్పత్తి, పిల్లల లింగ నిష్పత్తిలో తగ్గుదల**

| | 1951 | 1961 | 1971 | 1981 | 1991 | 2001 | 2011 |
|---|---|---|---|---|---|---|---|
| మొత్తం జనాభా లింగ నిష్పత్తి | – | –5 | –11 | 4 | –7 | 6 | 10 |
| పిల్లల లింగ నిష్పత్తి | – | –7 | –12 | –2 | –17 | –18 | –9 |

| రాష్ట్రాల్లో స్త్రీ, పురుష జనాభా నిష్పత్తి (1961-2011) | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రాష్ట్రం | **1961** | **1971** | **1981** | **1991** | **2001** | **2011** |
| బిహార్ | 994 | 956 | 946 | 911 | 919 | 916 |
| ఆంధ్రప్రదేశ్ | 981 | 977 | 975 | 972 | 978 | 992 |
| కేరళ | 1022 | 1016 | 1032 | 1036 | 1058 | 1084 |
| అసోం | 876 | 896 | 901 | 923 | 932 | 954 |
| ఉత్తర్ ప్రదేశ్ | 909 | 878 | 885 | 879 | 898 | 908 |
| పంజాబ్ | 864 | 865 | 879 | 882 | 876 | 893 |
| హరియాణా | – | 867 | 870 | 865 | 861 | 877 |
| జమ్మూ కశ్మీర్ | 878 | 878 | 892 | 823 | 892 | 883 |

| భారతదేశ లోక్‌సభలో మహిళా ప్రాతినిధ్యం | | |
|---|---|---|
| సంవత్సరం | స్త్రీలు గెలిచిన స్థానాలు | శాతం (%లో) |
| 1952 | 23 | 4.40 |
| 1957 | 27 | 5.40 |
| 1962 | 35 | 6.70 |
| 1967 | 31 | 5.90 |
| 1971 | 22 | 4.20 |
| 1977 | 19 | 3.40 |
| 1980 | 28 | 5.14 |
| 1984 | 59 | 7.90 |
| 1989 | 28 | 5.30 |
| 1991 | 33 | 6.60 |
| 1996 | 39 | 7.20 |
| 2004 | 44 | 8.16 |
| 2009 | 59 | 10.84 |
| 2014 | 66 | 12.4 |

రచయిత: దాసరి రాజేందర్

www.eenadupratibha.net
www.eenadupratibha.net